జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 25 | జూన్ | 2025 ◆ పేజీలు : 6

# తొలి బోనమెత్తిన శివశక్తి సారిక




▪ తెలంగాణ సంస్కృతిని నిలుపుతున్న దండు సారయ్య

**ఇల్లందు, జూన్ 24, ప్రజాజ్యోతి:**అస్సాం రాష్ట్రంలోని కామాక్యా ఆ లయంలో మంగళవారం పట్టణంలోని 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన శివశక్తి దండు సారయ్య (సారిక) తెలంగాణ సం స్కృతి, సంప్రదాయాన్ని నిలుపుతూ తొలి బోనమెత్తారు. అనంతరం అమ్మ వారికి నైవేద్యం సమర్పించారు. ఏడాది పంటలు బాగా పండా లని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని మొక్కినట్లు శివశక్తి దండు సారయ్య (సారిక) తెలిపారు.

# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు**

- ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలి
- రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు
- లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణ లక్ష్యంగా చర్యలు
- ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 24, ప్రజా జ్యోతి:**ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు కోరారు మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి కోండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్,అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ ,ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలసి ఐ డి ఓ సి కార్యాలయం నుంచి పాల్గొన్నారు, వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం లాంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ,2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్ష కు పైగా ఇండ్ల నిర్మాణ పనులు

మిగతా 2 లో...

# మితిమీరిన వైద్యం చేయవద్దు : డీఎస్పి చంద్రభాను



**ఇల్లందు, జూన్ 24, ప్రజాజ్యోతి:** గ్రామీణ వైద్యులు పరిమితికి మించి వైద్యం చేయవద్దని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో గ్రామీణ వైద్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు రెండు రోజులు కంటే వైద్యం చేయవద్దన్నారు. గ్రామీణ వైద్యులు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి దోమతెరలు వాడే విధంగా చైతన్య పరచాలని కోరారు. జ్వరం, కడుపులో నొప్పితో గ్రామీణ వైద్యుల వద్దకు వైద్యం కోసం వస్తే వైద్యం చేసిన అదుపులోకి రాకపోతే కాలం వెళ్లబుచ్చి పేషెంట్ కు సీరియస్ అయ్యేంతవరకు చూడవద్దని, తక్షణమే మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ వైద్యశాలకు గానీ, ఆర్థిక స్తోమత ఉన్న వారైతే ప్రైవేటు వైద్యశాలలకు పంపాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో చేనులు, చేలకలలో నార్లు వేసి కలుపులు తీసే సమయంలో దోమలు కుట్టడం లేదా ఇతర విష సర్పాలు వల్ల ఇబ్బందులు, డెంగూ, మలేరియా, ప్లేట్లెట్స్ పడిపోవడం తదితర బాధలతో ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉన్నందున గ్రామీణ వైద్యులు స్వార్థం కోసం కాకుండా మెరుగైన వైద్యం అందించడానికి సహకరించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో దోమతెరలు వాడే విధంగా అవగాహన కల్పించాలని, అర్హతకు మించిన వైద్యం చేయకుండా మీ అనుభవ రీత్యా వైద్యం అందించి మీ సేవలు కొనసాగించాలని కోరారు. అర్హతకు మించిన వైద్యం చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఇల్లందు ఎస్ఐలు సూర్య, హసీనా పఠాన్, స్టేషన్ సిబ్బంది, ఇల్లందు మండల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# నాసిరకంగా వేసిన గ్రావెల్ రోడ్డు

**టేకులపల్లి,జూన్24,ప్రజాజ్యోతి :** మండలంలోని బర్లగూడెం పంచాయతీ పరిధిలోని జంగాలపల్లి నుంచి మోట్లగూడెం వెళ్లే దారిలో వేసిన గ్రావెల్ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించింది అని ప్రజలు ఆరోపిస్తున్నారు. సదరు కాంట్రాక్టర్ నాణ్యతతో పోయాల్సిన గ్రావెల్ రోడ్లును పూర్తిగా నాసిరకంగా పోశారు అని అగ్రహం జిల్లా అధికారులు ఇచ్చే ప్రొసిడింగ్ ఆర్డర్ నిబంధనల ప్రకారం నాణ్యమైన గ్రావెల్ (మొరం) వాడాల్సింది. కాంట్రాక్టర్ అంగులం మాత్రమే పోసి చదును చేసి వదిలేశారు.దీంతో కాంట్రాక్టర్ వేసిన నాసిరక గ్రావెల్ రోడ్డు కళ్ళకు కట్టినట్టు దర్శనమిస్తోంది. గ్రావెల్ రోడ్డు ఎలా పోసినా (ఈఎఫ్ఢ్భ ఆర్) నిధులకు ఆడిటింగ్ ఉండదని గ్రహించిన కాంట్రాక్టర్ నాసిరకంగా హడావుడిగా పోసి లక్షల రూపాయలు సొమ్ము చేసుకున్నారు.చినుకు పడితే వేసిన రోడ్లు మరల కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడుతుందని, సదరు కాంట్రాక్టర్ పూర్తిగా నాసిరక గ్రావెల్ రోడ్డు పోసి నిధులను దుర్వినియోగం చేశారని స్థానిక గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నాసిరకం పోసిన కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు



తీసుకోవాలని స్థానిక గ్రామస్థులు కోరుతున్నారు.

# ఫిట్ లెస్....!

- బడి, కళాశాలల బస్సులకు నిర్వహించని ఫిట్ నెస్ పరీక్షలు?
- కాలం చెల్లిన బస్సులతో నెట్టుకొస్తున్న వైనం! - ఇల్లందులో బస్సులన్నీ అన్ ఫిట్టేనా?
- ఆందోళనకు గురవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు..!



**ఇల్లందు, జూన్ 24, ప్రజాజ్యోతి:** కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ పాఠశాలల యాజమాన్యాలు బస్సుల ఫిట్ నెస్ పరీక్షలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేటు విద్యాసంస్థల బస్సులకు ఫిట్ నెస్ పరీక్షలు కనీసం ఇప్పటి వరకు నిర్వహించకపోవడం ఏమిటో అర్థం కాని పరిస్థితి. దీంతో చాలా బస్సులు ఫిట్ నెస్ లేకుండానే రోడ్లెక్కుతున్నాయి.వాస్తవానికి మే చివరి నుంచి జూన్ మొదటి వారం తోపే బస్సుల

2 లో..

# ఫిట్ లెస్...!



మొదటి పేజీ తరువాయి...

ఫిట్ నెస్ చేయించుకోవాల్సి ఉంటుంది. అయి నా కానీ విద్యాసంస్థల యజ మానులు ఫిట్ నెస్ చేయించాలని కనీసం పట్టించుకోవడం లేదు. ఫిట్ నెస్ ఉంటేనే ఆ బస్సు రోడ్డు ఎక్కాల్సి ఉంటుంది. అందుకోసం ఏటా మే 15 నుండి జూన్ 12వ తేదీ వరకు రవాణా అధికారుల వద్ద ప్రైవేటు పాఠశాలలు, కళా శాలల యాజమాన్యాలు బస్సుల వాహన సామర్థ్య పరీక్షలు చేయించుకో వాల్సి ఉన్నా ఇంత వరకు పలు పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలు ఫిట్ నెస్ పరీక్షలు చేయించలేదని సమాచారం. బడి బస్సుల్లో డొల్లతనం కనిపిస్తుందని తెలుస్తుంది. పలు విద్యాసంస్థల యాజమాన్యాలు తమ వాహనాలకు వాహన సామర్థ్య పరీక్షలు చేయించుకునే రోడ్డెక్కిస్తేస్తున్నాయి. విధిగా ఫిట్ నెస్ పరీక్షలు చేయించాల్సి ఉన్న పాఠశాలలు, కళాశాలల యాజమా న్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఫిట్ నెస్ లేని బస్సులతో కొన్ని ఏళ్ల నుంచి ఆయా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు కాలం వెల్లదిస్తున్నాయనే విమర్శలు లేకపోలేదు. విద్యార్థులను వివిధ ప్రాంతాలకు చేరవే స్తూ వారి బంగారు జీవితాలతో చెలగాటం అడుతున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అడిగేవారేవ్వరూ లేరనే ధీమాలో నిర్లక్ష్యంగా వ్యవహారించడం జరుగుతుందని సమాచారం. ఫిట్ నెస్ పరీక్షలు చేయించుకోకుండా బస్సులు రోడ్లపైకి వస్తే అనుకోని ప్రమాదాలు సంభవిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొంటాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నిబంధనలు పక్కాగా..

ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు తమ స్కూల్ బస్సును తప్పనిసరిగా ఫిట్ నెస్ పరీక్షలు చేయించుకోవాలి. స్కూల్ బస్సు తప్పనిసరిగా ఎల్లో కలర్ తో పాటు నాలుగు వైపులా పాఠశాల, కళాశాల పేరు ఖచ్చితంగా రాయించాలి. డ్రైవర్ కు ఐదేళ్ల సీనియర్ తో పాటు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ ఖచ్చితంగా కలిగి ఉండాలి. డ్రైవర్ వివరాలను జిల్లా రవాణాశాఖ అధికారులకు తెలియజేయాలి. డ్రైవర్ తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలి. బస్సులో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించకూడదు. అయినా కానీ ఆయా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు తమ ఇష్టానుసారంగా విద్యార్థులను తరలిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా రవాణాశాఖ అధికారులు స్పందించి ఇల్లందులో ఫిట్ నెస్ లేకుండా రోడ్లపైకి ప్రైవేటు పాఠశాలల బస్సులు రావడం వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు అన్ ఫిట్ వాహనాలను గుర్తించి సీజ్ చేసి విద్యార్థుల ప్రాణాలు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## మొక్కలు నాటడం ఒక దైవ కార్యంగా భావించాలి

- మార్కెట్ యార్డ్ లో మొక్కలు నాటే కార్యక్రమం



**టేకులపల్లి,జూన్ 23, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మార్కెట్ యార్డ్ లో హరిత హారంలో భాగంగా ఇల్లందు వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ బి.రాంబాబు మంగళవారం మొక్కలు నాటి కార్యక్రమాని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈనాడు పర్యావరణ సమతుల్యత దెబ్బతిని వాతావరణ మార్పులకు లోనవుతున్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హరితహారం అనే కార్యక్రమాన్ని తీసుకొని మొక్కలు నాటడం నిజంగా చాలా గొప్ప విషయమని అన్నారు. పర్యావరణంలో మార్పు కోసం మార్కెట్ యార్డ్ సమీపంలో మొక్కలు నాటి వ్యవసాయ మార్కెట్ కమిటీ తమ వంతు కృషి చేస్తున్నది అని అన్నారు.ఇది ఒక ప్రభుత్వ,అధికారుల కార్యక్రమం మాత్రమేకాదని ప్రతి పౌరుడు ఒక దైవ కార్యంగా చేపట్టాలని అన్నారు.ప్రతి ఒక్కరు కూడా తమ బాధ్యతగా మొక్కలు నాటాలని వృక్షో రక్షతి రక్షితః అంటారు వృక్షాలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, గ్రేడ్ 3 కార్యదర్శి ఈ. నరేష్ కుమార్, సూపర్వైజర్ ఎన్.శ్రీనివాసరావు, సెక్యూరిటీ గార్డ్ జి. రంజిత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, మండలా నాయకులు ఇది గణేష్, సిహెచ్. లక్ష్మయ్య, వి. రమేష్, ఏ. కార్తీక్, ఎస్. మోహన్ రావు, హరికృష్ణ, వై. మధు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి







మొదటి పేజీ తరువాయి...

గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లకోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు.పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కోరారు, రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని కోరారు, భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. అనంతరంఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గొన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని కోరారు, గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ 58345 దరఖాస్తులను భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించామని,దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసి, దరఖాస్తులకు నోటీసులు జారీ చేసే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టామని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వన మహోత్సవం లో భాగంగా 70 లక్షల మొక్కలను నాటేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. వనమహోత్సవం లో భాగంగా ప్రజలను భాగస్వామ్యం చేసేలా విస్తృత ప్రచారం కల్పిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ విద్యాచందన, కొత్తగూడెం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు



**టేకులపల్లి,జూన్23,ప్రజాజ్యోతి :** ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టేకులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కోయగూడెం,శాంతి నగర్,ముత్యంపాడు, టేకులపల్లి, లచ్చతండ, బి. కాలనీ తండ గ్రామంలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ ఎస్సై గౌతమ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా 04 మీటర్ల పట్టుకున్నట్లు తెలిపారు.4 లీటర్ల నాటు సారా స్వాధీన పరచుకొని,2 ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గౌతమ్ తెలిపారు.ఈ దాడులు లో సిబ్బంది హబీబ్,సుమంత్, గురవయ్య, శ్రావణి తదితరులు పాలొగొన్నారు.

## మత్తుపదార్థాలకు బానిక కావద్దు



**ఇల్లందు, జూన్ 24, ప్రజాజ్యోతి :** బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిక కావద్దని ఇల్లందు ఎస్ఐ సూర్య సూచించారు. జిల్లా ఎస్పి ఆదేశాలు, ఇల్లందు డిఎస్పి, సీఐ సూచనల మేరకు మంగళవారం పట్టణంలోని జెబిఎస్ ప్రభుత్వ పాఠశాలలో మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలు, గంజాయికి అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనపై అవగాహన సదస్సులు ఈనెల 21 నుంచి 26వరకు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అదేవిదంగా మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలవరం పాపం బిజెపిదే

- ఐదు పంచాయ తీలతోనే భద్రాచలం అభివృద్ధి
- బిజెపి పాలన లో దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొన సాగుతోంది.
- సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్
- ఉత్సాహంగా రెండో రోజు కొనసాగిన సిపిఐఎం రాజకీయ శిక్షణ తరగతులు



**భద్రాచలం టౌన్, జూన్ 24(ప్రజాజ్యోతి):** ఓట్ల కోసం అనునిత్యం రామ నామ జపం చేసే బిజెపి పోలవరం నిర్మాణానికి నిధులను విడుదల చేస్తూ శ్రీరామును ని గుడిని భద్రాచలం పట్టణాన్ని గోదావరిలో ముంచే పాపానికి ఒడిగ డుతుందని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ ఆరోపించారు. మంగళవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణ స్థాయి రాజకీయ రెండవ రోజు శిక్షణా తరగ తులలో ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి నాయకత్వంలో ఎన్ డి ఏ మూడోసారి అధికారం చేపట్టాక భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజాస్వామ్యాన్ని, ఫెడరలిజాన్ని దెబ్బతీస్తుందని విమర్శించారు. ప్రతి పక్షాలపై సిఐడి, ఈడి తదితర సంస్థలను ప్రయోగించి బెదిరిస్తుందని అన్నారు. ప్రశ్నించిన వారిపై అర్బన్ నక్సలైట్లు పేరుతో జైలకు తరలిస్తున్నారని అన్నారు. అధికారం కోసం కులాలు, మతాలు, ప్రాంతాలు మధ్య ఘర్షణలను పెంచుతూ అప్రకటిత ఎమర్జెన్సీని కొనసాగిస్తుందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో ఏడు మండలాలను ఆంధ్రాలో కలిపి భద్రాచలం ప్రాంతానికి తీవ్ర నష్టం చేసింది బిజెపి ప్రభుత్వం అని అన్నారు. పోలవరం పూర్తి అయితే బ్యాక్ వాటర్ తో భద్రాచలానికి ముప్పు తప్పదని ఇంజనీర్ల బృందం స్పష్టం చేసినప్పటికీ నివారణకు మాత్రం కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదని అన్నారు. భద్రాచలం అభివృద్ధికి ముడిపడి ఉన్న ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలపడానికి కూడా ఆసక్తి చూడటం లేదని భద్రాచలం అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాల్సిందేనని అన్నారు. పోలవరం తో భద్రాచలానికి వచ్చే ముంపు పై సీపీఐఎం 2005 నుండి ఉద్యమాన్ని ప్రారంభించిందని ఆ ఉద్యమంలో ఎన్నో కేసులను ఎదుర్కొని జైలు జీవితాన్ని సైతం పార్టీ కార్యకర్తలు అనుభవించారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి పోలవరం ముంపు పై అధికారుల నిపుణుల సూచనలను పరిగణంలోకి తీసుకొని అఖిలపక్షం ఏర్పాటు చేసి ఉద్యమాన్ని ప్రారంభించాలని కోరారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వీలైనంత త్వరగా చర్చించుకొని ఐదు పంచాయతీల సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు. భద్రాచలం పట్టణ సమస్యలపై పార్టీ వార్డు కమిటీల ఆధ్వర్యంలో అధ్యయనం చేసి పరిష్కారానికి దశల వారి పోరాటాలను రూపొందిస్తున్నామని తెలిపారు. రెండో రోజు మధ్యాహ్నం సోషల్ మీడియా ప్రాధాన్యతను సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ వివరించారు. రాజకీయ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి బాధ్యత వహించగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట్రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, ఎన్ నాగరాజు, జీవనజ్యోతి, కుంజా శ్రీనివాస్,సిహెచ్ మాధవ రావు,భూపేంద్ర,ఎస్ అజయ్ కుమార్, ఏ రత్నం, కనక శ్రీ,చాట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన నిలిచేది సిపిఐ ఎర్రజెండా



**టేకులపల్లి,జూన్23,ప్రజాజ్యోతి:** ప్రజలకు,పేదలకు ఎలాంటి కష్టమొచ్చినా వారికి అండగా నిలిచేది ఎర్రజెండా మాత్రమేనని సిపిఐ జిల్లా నాయకులు గుగులోత్ రాంచందర్, అయిత శ్రీరాములు అన్నారు. దళితులు, అట్టడుగు వర్గాల వారికి సాగు భూములు పట్టా పుస్తకం పంపిణీ కోసం సిపిఐ అనేక ఉద్యమాలు చేపట్టిందన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని ఆరోపించారు.అర్హులైన నిరుపేదలకు రాజకీయ జోక్యం లేకుండా అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టేకులపల్లి మండలంలోని నూతన గ్రామ శాఖ మహాసభలు జరిగాయి. పెట్రాంచలక స్టేజి శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శిగా బాదావత్ రాందాస్ ,గూగులోత్ మంగ్యా ,బొమ్మనపల్లి శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శిగా డేగల రమేష్, కోరుకొప్పుల వెంకటేశ్వర్లు. బిల్లుడు తండా శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శిగా భూక్య మోతి బానోతు విజయ . చింతా లంక శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శిగా జోగా కృష్ణవేణి, నాగేంద్రబాబును ఎన్నుకున్నామని తెలిపారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన - సీఐ



**టేకులపల్లి, జూన్ 24,ప్రజాజ్యోతి :** జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు టేకులపల్లి పోలీస్ స్టేషన్లో సిఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి, కొకైన్, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తుకు బానిసైతే యువత జీవితాలు నాశనం అవుతాయని వెల్లడించారు. యువత భవిష్యత్తుని అంధకారం చేసుకోకుండా మంచి ప్రవర్తనతో నడవాలన్నారు. షెడ్ కొట్టాలలో మత్తుపదార్థాల వాడటం వల్ల కలిగే దుష్పరిణామానలలు ప్రజలకు వివరించారు. నేటి సమాజంలో మహిళలు, చిన్నపిల్లలపై జరిగే ఆకృత్యాలు వాటి నివారణ కోసం ప్రభుత్వం రూపొందించిన దిశ చట్టం, రక్షణ చర్యలపై ప్రజలకు వివరించారు.మాదకద్రవ్యాల వాడకంతో మనిషి జీవన విధానంపై తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. మాదకద్రవ్యాల వాడకంతో నాడీ వ్యవస్థ దెబ్బతింటుందని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై అసాంఘిక కార్యక్రమాలకు అలవాటుపడుతారని అన్నారు. ఎవరైనా మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్టేషన్లో సమాచారం అందించాలన్నారు.మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆలకుంట రాజేందర్, కానిస్టేబుల్స్ రమణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ శాఖలో నిరుపయోగంగా ఉన్న వస్తువుల వేలంపాట

**పాల్వంచ, జూన్ 24,ప్రజా జ్యోతి:** జిల్లా పోలీస్ శాఖలోని వివిధ విభాగాలకు సంబందించి నిరూపయోగంగా ఉన్న వస్తువులను ది.2025 జూన్ 26 (గురు వారం) ఉదయం 10 గంటలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమ చంద్రాపురం నందు బహిరంగ వేలం పాట ద్వారా విక్రయించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేసారు.ఈ వేలం పాటలో కంప్యూటర్ మానిటర్లు, సి పి యూ లు, కీబోర్డులు,మౌస్లు,యూపీస్ లు , ట్యాబ్ లు,యాపిల్ ఐ ప్యాడ్ లు,ఇన్వర్టర్, ఇన్వర్టర్ బ్యాటరీలు,డ్రాగన్ లైట్లు,టార్చ్ లైట్లు,క్లోత్ టెంట్లు,టేబుళ్లు, కుర్చీలు,బీరువాలతో పాటు ఇతర ఫర్నీచర్ సామాగ్రిని మరియు ఇతర వస్తువులకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపా రు.ఇట్టి వేలంపాట నందు ఆసక్తి గల వ్యక్తులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డుతో పాటు ఒక జిరాక్స్ కాపీ తీసుకొని ఆర్ఎఐ అడ్మిన్ షేక్ లాల్ బాబు (8712682143) సంప్రదించగలరని తెలియజేసారు.

## సంఘవిద్రోహశక్తులకు సహకరించకూడదు





**పాల్వంచ(రూరల్ ),జూన్ 24,ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ జి నరేందర్ అలాగే పాల్వంచ సబ్ డివిజన్ డీఎస్పి ఆర్ సతీష్ కుమార్ పాల్వంచ మండలం రూరల్ పరిధిలో లోని వలస ఆదివాసి గ్రామమైన మల్లారం గ్రామపంచాయతీ లోని మామిడికుంట గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రజలతో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ జి నరేంద్ర మాట్లాడుతూ వలస ఆదివాసీలకు పోలీసు వారి సహ కారం ఎప్పుడూ ఉంటుందని భరోసా కల్పించారు.అలాగే ఎలాంటి సంఘవిద్రోహ శక్తులకు సహకరించకూడదని మావోయిస్టులకు సహకారం చేయకూడదని ప్రజలు అందరూ ప్రశాంతంగా జీవించాలని పోలీసు వారికి సహకరిం చాలని అదేవిధంగా మావోయిస్టులకు సంబంధించిన సమాచా రం పోలీసు వారికి అందించగలరని తెలియజేశారు.అలాగే ప్రజలకు ఎలాం టి అవసరాలు ఉన్న కష్టాలు ఉన్న పోలీసు వారికి చెబితే వారికి ఎల్లవేళలా పోలీస్ వారు సహకారం చేస్తారని భరోసా కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా మామిడికుంట ఆదివాసి గ్రామ ప్రజలకు దుప్పట్లు అలాగే చిన్నపిల్లలకు స్టడీ మెటీరియల్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో అడి షనల్ ఎస్పీ ఆపరేషన్ జి నరేందర్,డివిజన్ డీఎస్పి ఆర్ సతీష్ కుమార్, పాల్వంచ రూరల్ ఎస్సై బి. సురేష్ అలాగే వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## రైతు భరోసా నిధులపై లక్ష్మీదేవిపల్లి మండలంలో సంబురాలు





**లక్ష్మీదేవిపల్లి జూన్ 24, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పట్ల ధన్యవాదాలు తెలుపుతూ రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండల రైతులు సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం రైతు వేదికలో ఉత్సాహంగా జరిగింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలన్నింటినీ తూచా తప్పకుండా అమలు చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల వ్యవధిలోనే రూ. 9,000 కోట్ల రైతు భరోసా నిధులను జమ చేసిన ఘనత ప్రభుత్వానికే దక్కిందని రైతులు అన్నారు. ఈ మేరకు ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించబడిందని వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ–గృహ నిర్మాణ–సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:

ఎమ్మార్వో, ఎంపీడీవో, విద్యుత్ శాఖ ఏఈ, వ్యవసాయ శాఖ ఏఈఓ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూణెం శ్రీనివాస్ ,జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండి గౌస్ పాషా నాయకులు అప్సర్ ఖాన్, అజ్మీర్ మోహన్, ఖలీల్, ధరావత్ దుబ్లా, భూక్య సీతారాం, ధారావత్ రమేష్ మండల రైతులు, ప్రజాప్రతినిధులుఈ ఉత్సవాలు రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ప్రతిఫలంగా ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయని మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## సాయిరామ్ ఏజెన్సీ నోటిఫికేషన్ రద్దు చేయాలి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యండి.యాకూబ్ పాషా



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 24, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గల మైనారిటీ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేసేందుకు సాయిరాం ఏజెన్సీ ఇచ్చిన నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యండి యాకూబ్ పాషా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలో జరిగిన సమావేశంలో యాకూబ్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా కాంట్రాక్టు దక్కించుకున్న సాయిరాం ఏజెన్సీ నిర్వాహకులు నిరుద్యోగుల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు శాశ్వత కార్యాలయాన్ని నేటి వరకు ఏర్పాటు చేయకుండా గత కొన్నేళ్లుగా పాల్వంచలో ఏజెన్సీని నిర్వహిస్తూ అధికారులను మభ్యపెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా జిల్లాలోని పలు పాఠశాలలు, కళాశాలలో బోధన ,బోధనేతర సిబ్బంది ఉద్యోగాల నియామకాల కోసం గురువారం ఓ దినపత్రికలో క్లాసి ఫైడ్ ప్రకటన విడుదల చేసిందని, ఈ ప్రకటన నందు శాశ్వత చిరునామా లేక పోవటం, గడువు తేది రెండు రోజులు మాత్రమే ఇవ్వడం పలు అనుమానా లకు తావిస్తుందని అన్నారు. పత్రికలోని క్లాసిఫైడ్ ప్రకటన చూసిన జిల్లాలోని నిరుద్యోగులు తమ దరఖాస్తులను పూర్తి చేసుకొని క్లాసిఫైడ్ ప్రకటనలో ఉన్న ఫోన్ నెంబర్ కు సంప్రదించగా స్పందన లేక పోవడంతో తీవ్ర నిరాశ చెందా రని ఆయన తెలిపారు. మిగతా జిల్లాలలో మాత్రం ఔట్సోర్సింగ్ ఉద్యోగాల కొరకు జిల్లా కలెక్టరేట్ లలోని ఆర్.యల్.సి కార్యాలయాలలో దరఖాస్తులు స్వీకరిస్తుండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాత్రం అందుకు భిన్నంగా ఏజెన్సీ వారు ఉధ్యోగ ప్రకటన విడుదల చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు, దీని కారణంగా అర్హులైన అనేకమంది నిరుద్యోగులు ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోలేక నిరాశ చెందారని , ఈ విషయంపై సంబంధిత అధికారులకు పిర్యాదు చేస్తున్నామని తెలిపారు ,ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ , సంబంధిత అధికారులు దృష్టి సారించి సాయిరాం ఏజెన్సీ కాంట్రాక్టు రద్దుచేసి, తిరిగి నియామక ప్రకటన జారీ చేసి నిరుద్యోగులకు అండగా నిలవాలని కోరారు.

## హామీలను నిలబెట్టుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే



**ఇల్లందు, జూన్ 24, ప్రజాజ్యోతి:** ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కేవలం ప్రజల ఆశీర్వాదాలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి సైదులు స్పష్టం చేశారు. 9 రోజుల్లో రూ. 9వేల కోట్లను రైతు భరోసా ద్వారా రైతుల అకౌంట్ లలో జమా చేయడంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు వారి ఉనికిని కాపాడుకునేందుకు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో ప్రజలు బ్రహ్మరథం పట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదళ్లపల్లి అనసూయ, మాజీ సర్పంచులు కల్తీ పద్మ, పాయం స్వాతి, నాయకులు పడిదల నవీన్, తురక విజయ్, ప్రసన్న కుమార్, రుద్ర రామస్వామి, పూనెం మధు, గడదాసు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలుకు పాల్పడుతున్న నారాయణ విద్యాసంస్థలను బ్యాన్ చేయాలి

- నారాయణ పాఠశాల ఎదుట ఆందోళనకు దిగిన ఏఐఎస్ఎఫ్
- నిబంధనలకు విరుద్ధంగా స్టేషనరీ యూనిఫామ్ అమ్మకాలపై విద్యాశాఖ అధికారులు స్పందించాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి SK పహీమ్ ఖాన్
- పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ లు ఉన్న రూమ్ ను సీజ్ చేసిన ఎంఈఓ శ్రీరామ్ మూర్తి






**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 24, ప్రజా జ్యోతి**

అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ పాఠశాలను రద్దు రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి SK పహీమ్ ఖాన్ డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘిస్తూ స్టేషనరీ పేరుతో బుక్ స్టాల్ ఏర్పాటు చేసుకొని లక్షలాది రూపాయలు విద్యార్థులు తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్న ఈ విషయంపై మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నారాయణ పాఠశాల ఎదుట బేటాయించి ఆందోళన నిర్వహించారు. విద్యార్థి సంఘం నాయకులు ఫోన్ ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారికి సమాచారం అందించారు. స్థానిక ఎంఈఓ శ్రీరామ్మూర్తి పాఠశాల వద్దకు చేరుకొని స్టేషనరీ పాఠశాల యూనిఫామ్ లు ఉంచిన రూమ్ ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి SK పహీమ్ ఖాన్ మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం తుంగలో తొక్కి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్న విద్యాశాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. పేద విద్యార్థి తల్లిదండ్రులను ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఆసరాగా చేసుకొని కాసులు వసూలుకు పాల్పడుతున్న విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులు వివరాలను నోటీసు బోర్డులో ఉంచాలినీ, విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ వి ద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులు పేదల వర్గాల విద్యార్థుల కు 25% పీజి రాయితీ ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఈ నిబంధనలను నారాయణ పాఠశాల నిర్వాహకులు ఏ కోశానా అమలు చేయడం లేదన్నారు. (జీవో నెంబర్ 42)2010 ప్రకారం డొనేషన్లు క్యాప్టేషన్ ఫీజులు వసూలు చేయకూడదని, ఆట స్థలం తప్పనిసరిగా మున్సిపాలిటీ పరిధిలో 1000 చదరపు మీటర్లు ఉండాలని నిబంధనలు ఉన్నా ఆ నిబంధన తుంగ లో తొక్కి తముష్టానుసారంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ మాత్రం నిమ్మకు నిరత్తినట్టుగా వ్యవహరించ డంలో ఆంతర్యం ఏమిటని, విద్యాశాఖ అధికారుల అనుమతులతోనే అదనపు ఫీజులు వసూలు చేస్తున్నామని బహి రంగంగా యాజమాన్యం చెప్పడం వెన క ఆంతర్యం ఏంటని ఆయన ప్రశ్నిం చారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై దాడులు నిర్వహించి పర్మిషన్ లేనటువంటి విద్యాసంస్థలను తక్షణమే సీజ్ చెయ్యాలని లేనిపక్షంలో దాడులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వర్క అజిత్, జిల్లా ఉపా ధ్యక్షులు గుండాల సుజన, ఇనపల్లి పవన్ సాయి, నాయకులు అక్కినపల్లి నా గేంద్ర బాబు, వినయ్, వంశీ, మహేష్, కళ్యాణ్, ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు

- ఎస్సై నాగభిక్షం



**బూర్గంపహాడ్, జూన్ 24 (ప్రజా జ్యోతి):** యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలు, చెడు అలవాట్లతో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని బూర్గంపహాడ్ ఎస్సై నాగభిక్షం అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముక్త భారత్ అభియాన్, దక్షత సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఐసీడీఎస్ సీడీపీవో రేవతితో కలిసి మాట్లాడారు. విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండటంతో పాటు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల జోలికి పోవద్దని సూచించారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రభుత్వాలు మాదకద్రవ్యాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల పట్ల తల్లిదండ్రులకు చెప్పి వారికి కూడా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శక్తి కోఆర్డినేటర్ రూప, సూపర్వైజర్ సక్కుబాయి, ముక్త భారత్ కో-ఆర్డినేటర్ రవి, పాఠశాల హెచ్ఎం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రితో ముఖాముఖి కార్యక్రమం హర్షం వ్యక్తం చేసిన రైతులు



**పాల్వంచ(రూరల్ ), జూన్ 24,ప్రజా జ్యోతి :** జగన్నాధపురం రైతు వేదిక నందు ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నందు గౌరవ డిఆర్డిఓ,అదనపు కలెక్టర్ (ఎల్బి)విద్యాచందన, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.రైతు భరోసా పథకం ద్వారా తొమ్మిది రోజుల లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాకు జమ చేయడం జరిగిందని.ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏడిఏ యు.నరసింహారావు,ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, ఏవో శంభో శంకర,సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న,ఏపీఓ పోరండ్ల రంగా,ఏపీఎం రాం బాబు,గ్రామపంచాయతీ కార్యదర్శి చెన్నకేశవ,ఏఈఓ లు సత్యం,శాంతి ఇతర అధికారులు కే వెంకటేశ్వర్లు, మాధవి,లత,అశోక్,కుమారి గ్రామ సంఘం సభ్యులు,సీసీలు, రైతులు పాల్గొనడం జరిగింది.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



**ఇల్లందు, జూన్ 24, ప్రజాజ్యోతి:** పట్టణంలోని 24 ఏరియాకు చెందిన మిట్టపల్లి సతీష్ (33) మంగళవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతనికి భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భద్రాద్రిలో రైతు భరోసా సంబరాలు




**భద్రాచలం, జూన్ 24 ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు పొదేం వీరయ్య ఆదేశాల మేరకు పొదేం వీరయ్య క్యాంపు కార్యాలయంలో రైతుల భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో రైతులతో సంబరాలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి వర్గానికి అందరికి ధన్యవా దాలు తెలిపారు. గతంలో ఎకరాకు పది వేల రూపాయలు ఇవ్వగా ఇప్పుడు మన ప్రభుత్వం ఎకరాకు 12 వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించాము. ఏడో రోజు 15 ఎకరాల వరకు రూ.513.13 కోట్ల నిధులు విడుదల చేశారు అని ఏడు రోజుల్లో మొత్తం 67.01 లక్షల మంది రైతులకు రూ. 8284.66కోట్లు జమ చేశారని తెలిపారు. 16వ తేదీన ఈ నిధుల విడుదల ప్రారంభించాం.. 100 శాతం వ్యవసాయ భూములను భరోసా నిధులు ప్రజా ప్రభుత్వం పూర్తిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొసైటీ వైస్ చైర్మన్ కొమనపల్లి ఆదినారాయణ, ఆడబాల వెంకటేశ్వర్లు, తమ్మళ్ళ వెంకటేశ్వర్లు, బంధం శ్రీనివాస్ గౌడ్, కొమనపల్లి రమణ, ఆకుల రాజా, ఐఎన్టియూసి నాయకులు వివిఆర్ సింగ్, ఆర్.మాధవరావు, ఎస్.శ్రీనివాస్, సేవదళ్ మండల అధ్యక్షులు శీలం రామ్మోహన్ రెడ్డి, రంజిత్ ఖాన్, సేవాదళ్ ఏ బ్లాక్ అధ్యక్షులు అశోక్, కార్తీక్ నాయుడు, యూత్ కాంగ్రెస్ నాయకులు కాపుల శీను (యేసు), చింతిరాల అరుణ్ రాజ్, వరుణ్, కొండా సతీష్, మహిళా కాంగ్రెస్ నాయకులు పందాల సరిత, పద్మ ప్రియ ,కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు, అభిమానులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో బ్రిలియంట్ విద్యార్థికి సీటు



**బూర్గంపహాడ్, జూన్ 24 (ప్రజా జ్యోతి) :** జవహర్ నవోదయ ప్రకటించిన ఫేజ్ – 2 ఫలితాల్లో మండల పరిధిలోని సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థకు చెందిన విద్యార్థి బి.కార్తికేయ సీటు సాధిం చినట్లు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మ న్ బీఎన్ఆర్ మంగళవారం తెలిపారు. గత 15ఏళ్లుగా ఉమ్మడి జిల్లాలో ప్రతి ఏడాది నవోదయలో సీట్లు సాధిస్తూ ఎం దరో విద్యార్థులను జాతీయస్థాయిలో నిలుపుతున్నందుకు ఆనందంగా ఉంద ని నవో దయలో సీటు సాధించిన విద్యార్థిని ప్రత్యేకంగా అభినందిస్తూ నవో దయ కో చింగ్ విద్యార్థుల ప్రతిభే నిదర్శనమన్నారు. 28వ తేదీవరకు కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఏకకాలంలో రైతులకు రైతు భరోసా



**ఇల్లందు, జూన్ 24, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రైతు భరోసా నగదులను వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్ అన్నారు. మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు పోదెం వీరయ్య ఆదేశాలు, ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలా భిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, వారా రవి, మున్నా, నాగిరెడ్డి, యాకూబ్, గాలిపల్లి స్వరూప, బానోత్ కమలమ్మ, మల్లేశ్వరి, కమల్ కోరి, ఎనగంటి చిన్న శ్రీను, సాతెల్ల గిరి, మలిపెద్ది కమలాకర్, సలీం, మారెల్లి శ్యామ్, చేకూరి సత్యనారాయణ, సైదులు, మేకల శ్యామ్ మాదిగ పాల్గొన్నారు.

## గోదావరి ముంపు బాధితులు...

## నిరుపేద ఆదివాసీలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

- తహశీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ రైతుకూలీ సంఘం, ప్రగతిశీల మహిళా సంఘాల ధర్నా



**బూర్గంపహాడ్, జూన్ 24,(ప్రజా జ్యోతి):** మండలంలో గోదావరి వరద ముంపు బాధితులు, స్థలం లేని నిరుపేద ఆదివాసీలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, హైకోర్టు తీర్పును అమలుచేయాలని తెలంగాణ రైతుకూలీ సంఘం, ప్రగతిశీల మహిళా సంఘాల ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం బూర్గంపహాడ్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి పున్నంచంద్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి తోలెం మమతలు మాట్లాడుతూ ప్రతి ఏడాది గోదావరి వరద ముంపు సమస్య వల్ల గ్రామాలు, కాలనీలు నీటమునిగి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారని ఈ నష్టం మండలంలో తీవ్రంగా ఉంటుందన్నారు. 2002 నుంచి గోదావరి వరద బాధితులు, ఇంటి స్థలం లేని ఆదివాసీలకు మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఈ సమస్యపై ఆందోళలు చేశామని, ఫారెస్టు ఆక్రమణలో ఉన్న 437/1 సర్వేనెంబరు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేశారని, ఫారెస్టు అధికారులు వాటిని కూల్చివేయడంతో బాధితులు హైకోర్టుకు వెళ్లడంతో వీరికి పట్టాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. బాధితులకు నేటి వరకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం గోదావరి వరదముంపు బాధితులకు, నిరుపేద ఆదివాసీలకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా తాత్సారం చేస్తుందని ఆరోపించారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభంకావడంతో గోదావరి వరద ముంపు మండలానికి పొంచి ఉందని ఇప్పటికైనా ఫారెస్టు ఆక్రమణలో ఉన్న భూమిని బయటకు తీసి ఇంటి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ శిరీషకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాళ్లు కుంజా సోమక్క, సోంది గోపమ్మ, గంజి కోటమ్మ, శాంతికుమారి, వెంకటనరసమ్మ, తెలంగాణ రైతుకూలీ సంఘం నాయకులు కుంజా వెంకటేశ్వర్లు, కారం నర్సింహారావు, నాగయ్య, ఊకే సుశీల, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు అంతరించిపోకుండా ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం అభినందనీయం

- మోటా ప్రత్యేకాధికారి సుభాష్



**భద్రాచలం, జూన్ 24(ప్రజాజ్యోతి ):** తాతలకాలం నుంచి పాటిస్తున్న గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు అంతరించిపోకుండా నేటితరం గిరిజన యువత ఆచరించేచి కాపాడుకునేలా గిరిజన మ్యూజియంను ఏర్పాటు చేయడం అభినందనీయమని న్యూఢిల్లీకి చెందిన మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ ప్రత్యేకాధికారి(మోటా) సుభాష్ అన్నారు. మంగళవారం డివిజన్ పర్యటనలో భాగంగా రెండవరోజు ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించి కళాఖండాలు, పెయింటింగ్ చిత్రాలు, డ్రైవర్ వంటకాలు ఆస్వాదించి సంతృప్తి వ్యక్తం చేశారు. మ్యూజియంలో పాతతరం వస్తువులు, ఆభరణాలు చాలా బాగున్నాయని, మ్యూజియంలో ప్రతి కళాఖండం సహజత్వం ఉట్టిపడేలా ఉన్నాయన్నారు. జిల్లాలో రెండు రోజుల పర్యటన చేసి దేవాలయాలతో పాటు మ్యూజియంను కూడా సందర్శించుకోవడం సంతోషంగా ఉందని, మంచి అనుభూతి కలిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు గిరిజనులకు సక్రమంగా అందుతున్నాయని అందుకు ఐటీడీఏ అధికారులను అభినందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పీవో రాహులు తన చాంబర్లో కలిసి గిరిజన గ్రామంలో గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించిన అనంతరం పీవో వారిని సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్రాజ్ , జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ఫోన్ అప్పగింత



**భద్రాచలం, జూన్ 24 (ప్రజాజ్యోతి ):** భద్రాచలం డిపోకు చెందిన కండక్టర్ సురేఖకు ఖమ్మం డ్యూటీ చేస్తుండగా మంగళవారం బస్సులో రూ.15వేల విలువైన సెల్ఫోన్ దొరికింది. ఆ సెల్ ఫోన్ కండక్టర్ తీసుకువచ్చి స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావుకు అప్పగించారు. ఫోన్కు వచ్చే నెంబర్ల ఆధారంగా గిరిజన కార్పోరేషన్లో జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న భూక్యా బాలుదిగా గుర్తించి ఆ వ్యక్తికి ఫోన్ చేయగా ఆర్టీసీ బస్టాండ్కు రావడంతో సెల్ ఫోన్ అప్పగించారు.

## సీఎం రైతుభరోసా విజయోత్సవ సభపై బీఆర్ఎస్ నేత మానే విమర్శలు



**భద్రాచలం, జూన్ 24(ప్రజాజ్యోతి ) :** కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రైతులకు ఏం చేశారని, ఏముఖం పెట్టుకుని విజయోత్సవ సంబరాలు చేస్తున్నారని భద్రాచలం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మానే రామకృష్ణ తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ సంబరాలు స్థానిక సంస్థల ఎన్నికలు నడపడానికేనా అని ప్రశ్నించారు. బూటకపు మాటలతో ప్రజలను మభ్యపెట్టడం కోసం మాయమాటలతో ప్రజలను, రైతులను మళ్లీ మోసం చేసేందుకు రైతుభరోసా సంబరాలు చేసుకోవడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. గతంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ రైతుబంధు పథకం తీసుకువచ్చి 11 సార్లు రూ.80వేల కోట్లు రాష్ట్ర రైతాంగానికి రైతుబంధు పేరుతో ఖాతాల్లో జమచేశారన్నారు. ఆనాడు కరోనా సమయంలో కూడా ఎమ్మెల్యేల జీతాలు కూడా రైతుబంధుకు ఇచ్చి రాష్ట్ర ఆర్థిక సంక్షోమ పరిస్థితులు ఇబ్బందిగా ఉన్నా కూడా రైతుబంధు పథకాన్ని ప్రతి ఏడాది రైతులకు డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతులకు బేడీలు వేసినందుకా ఈ రైతుభరోసా సంబరాలు అని మండిపడ్డారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వలేదని, రైతులకు ఏడాదికి రూ.15వేలు ఇస్తామని చెప్పి రూ.12వేలకు కుదించి వేశారని, రైతుబీమా పథకాన్ని పూర్తిగా ఎత్తివేశారని, దుర్మార్గపు కాంగ్రెస్ పాలనలో 500 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఇవన్నీ చేసినందుకా కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు జరుపుకుంటుందని మండిపడ్డారు. ఇప్పటికే 60శాతం మందికి రుణమాఫీ కాలేదని, సీఎం రేవంత్రెడ్డి రైతులకు తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు.

# భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్లో మరో ఆర్వో ప్లాంట్




**భద్రాచలం, జూన్ 24(ప్రజాజ్యోతి ):**ప్రయాణీకుల మంచినీటి సౌకర్యార్థం ఆర్టీసీ యాజమాన్యం కూలర్ ఏర్పాటు చేయగా ఆర్వో ప్లాంట్ కోసం భద్రాచలం బస్ స్టాండ్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావు ముత్తంగి బుచ్చిరామయ్య, యతిరాజుల చారిటబుల్ ట్రస్టు రాజమండ్రి వారిని సంప్రదించి ఆ ప్లాంట్కు ఆర్వో ఫిల్టర్లు ఏర్పాటు చేయాలని కోరడంతో స్పందించి రూ.45వేలతో ఆర్వో ప్లాంట్ను ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్కు సహకరించిన ముత్తంగి బుచ్చి రామయ్య, యతిరాజుల చారిటబుల్ ట్రస్టు వారికి డిపో మేనేజర్ తిరుపతి, అసిస్టెంట్ మేనేజర్ గౌతమిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ గతంలో అల్లం నాగేశ్వరరావు భద్రాచలం లయన్స క్లబ్ను సంప్రదించి రూ.1.25 లక్షలతో ఆర్వో ప్లాంట్ కూలర్ ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా తరచూ దొంగతనాలు జరుగుతుండటంతో కొత్తగూడెం వస్త్రషాపును సంప్రదించి సీసీ కెమెరాలు అల్లం ఏర్పాటు చేయడం జరిగిందని మరో దాతతో బస్టాండ్లో అన్ని ఫ్లాట్ఫాంలకు మైకు వినపడేలా సౌండ్బాక్సు ఏర్పాటు చేయించారన్నారు. అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ సౌకర్యాల కోసం అల్లం నాగేశ్వరరావు ఎన్నో కార్యక్రమాలు చేశారన్నారు. బస్సుల్లో పోగొట్టుకున్న బంగారం, సెల్ఫోన్లు, ఇతర వస్తువులు బాధితులకు అందచేశారన్నారు.

# అన్నదాతల కోసం అనేక సంక్షేమ పథకాలు



**టేకులపల్లి,జూన్ 24,ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా పట్టా భూమి ఉన్న ప్రతీ ఒక్క రైతుల ఖాతాల్లో ఎకరాకు 6000 "ఆరువేల రూపాయలు9 రోజుల్లో తొమ్మిది వేల కోట్ల (9000/- )రూపాయలు పంట పెట్టుబడి సహాయం కింద అందించిన సందర్భంగా టేకులపల్లి మండలం ముత్యాలంపాడు ఎక్స్ రోడ్డు రైతు వేదిక నందు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డిప్రసంగాన్ని వింటూ రైతున్నలకు పెట్టుపడి సహాయం కింద సరైన సమయానికి విడుదల చేయటంతో వారు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేసారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ , మండల అధ్యక్షులు దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, పోశాలు, బండ్ల రజినీ, సరిత,లక్కినేని శ్యామ్, బానోత్ రవి,నరసయ్య, భూక్యా సర్దార్, రాందాస్,బోడ మంగీలాల్,వినోద్,బన్సీలాల్, హనుమంతు,విజయ్,శివాజీ, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ ఆర్ఓఎఫ్ఆర్ భూమి పట్టాలలో అవకతవకలు

- ఓ రైతుకు తన విస్తీర్ణం కంటే ఆర్ ఓ ఎఫ్ ఆర్ అదనంగా భూమి పట్ట
- ఫారెస్ట్ అధికారులు తప్పిదమా?
- గ్రామపంచాయతీ కార్యదర్శి తప్పిదమా?
- అధికారుల పర్యవేక్షణలో లోపమా...

**టేకులపల్లి,జూన్24,ప్రజాజ్యోతి :** అప్పటి కెసిఆర్ ప్రభుత్వం రైతుల చిరకాల వాంఛాయన ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూ పట్టాలు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశారు. గిరిజన ప్రాంతాలలో నివసిస్తున్న బంజారా,గిరిజన గూడెంలలో తండాలలో రైతులు పట్టాలు అందుకొని సంబరపడ్డ సంఘటనలు గ్రామాలలో నెలకొన్నాయి. అయితే ఒక ఓ గ్రామంలో గెటు పంచాయితీ విషయంలో ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూపట్టాల విషయంలో సంచలన విషయాలు బయటికి వచ్చాయి.రావులపాడు గ్రామానికి చెందిన సదరు వ్యక్తికి ఆర్ఓఎఫ్ఆర్ తన భూమి విస్తీర్ణం కంటే అదనంగా రెండు ఎకరాలు భూమి విస్తీర్ణం కలిసిందంటూ ఆ గెటు పంచాయతీ విషయంలో ఆ సదరు రైతు నాకు రెండు ఎకరాల భూమి అదనంగా వచ్చింది. నాది ఏమి పీకుకోగలరు అని భూపంచాయతీలో పక్క రైతుతో వాదించడంతో ఈ విషయం చర్చనీయంశంగా మారింది అది ఎలా సాధ్యం ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూ చట్టంలో లోపాలు ఎలా గుర్తించలేకపోయారు. అధికారులు అనే విషయం అక్కడున్న పెద్ద మనుషులకు ఆ తండావాసులకు అంతుచిక్కడం లేదు దీనిని సదరు రైతుకు ఆయన ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూమి కంటే అతనికి అదనంగా రెండు ఎకరాలు ఎలా విస్తీర్ణం రావడం సాధ్యపడింది ఈ లోపం రాష్ట్రవ్యాప్తంగా ఉందా అనే సందేహాలు వెలుగులోకి వస్తున్నాయి ఫారెస్ట్ అధికారులు ఈ విషయం పైన దృష్టి సాదించి సమస్యను పరిష్కరించగలరని రైతులు కోరుతున్నారు. సమగ్రమైన విచారణ, సర్వే చేసి నిజమైన బాధితుడికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్ , జూన్ 24(ప్రజాజ్యోతి ):**భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో స్వామివారికి అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర –నిత్య పూజలు నిర్వహించారు. గాలి గోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామి వారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. అనంతరం కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

# శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాలను నెరవేర్చిన నేత మోదీ

- బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**లక్ష్మీదేవి పల్లి జూన్ 24 ప్రజాజ్యోతి :** శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను నెరవేర్చిన నేత నరేంద్ర మోదీ అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ లోని మహిళా మోర్చా ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం తుదిదాకా పోరాడిన నాయకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అన్నారు. 370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా కోసం పరితపించిన నాయకుడన్నారు. శ్యాంకర ముఖర్జీ బలి దివాస్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు పంపిణీ చేసిన నాయకులను అభినందించారు అదేవిధంగా ప్రతి ఒక్కరు తమ తల్లి పేరు మీద మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలని ఆయన కోరారు కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్. స్టేట్ కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్. పార్లమెంట్ కో కన్వీనర్ జిల్లారపు శ్రీనివాస్ రావు. రెడ్డెం నవీన్. కవిత. పారిపత్తి వెంకన్న. ధనలక్ష్మి. అరుణ. కళావతి. శ్రీలత పాల్గొన్నారు.

# అల్లం యొక్క ఆరోగ్య ప్రయోజనాలు



అల్లం తీపి మరియు రుచికరమైన ఆహారాలు రెండింటికీ సువాసనగల రుచిని జోడిస్తుంది. జింజిబర్ అఫిసినేల్ అనే అల్లం మొక్క యొక్క వేరు నుండి వచ్చే ఆహ్లాదకరమైన కారంగా ఉండే "కిక్" అల్లం ఆలే, అల్లం టీ, క్యాండీలు మరియు అనేక ఆసియా వంటకాలను చాలా ఆకర్షణీయంగా చేస్తుంది.

## అల్లం దేనికి మంచిది?

అద్భుతమైన రుచితో పాటు, అల్లం మీరు అనేక రూపాల్లో ఆస్వాదించగల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అల్లం మీ ఆహారానికి రుచిని జోడించగల మరియు మీ శ్రేయస్సుకు మద్దతు ఇచ్చే అన్ని మార్గాల గురించి మీరు తెలుసుకోవలసినది ఇక్కడ ఉంది.

## అల్లం యొక్క ఆరోగ్య ప్రయోజనాలు

అల్లం కేవలం రుచికరమైనది మాత్రమే కాదు. అల్లం వేరులోని సహజ భాగం అయిన జింజెరోల్ , జీర్ణశయాంతర ప్రేగు చలనశీలతకు ప్రయోజనం చేకూరుస్తుంది – ఆహారం కడుపు నుండి బయటకు వెళ్లి జీర్ణ ప్రక్రియలో కొనసాగే రేటు. అల్లం తినడం సమర్థవంతమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది, కాబట్టి ఆహారం ప్రేగులో ఎక్కువ సేపు ఉండదు.వికారం నుండి ఉపశమనం. కడుపు ఖాళీ చేయడాన్ని ప్రోత్సహించడం వల్ల వికారం వల్ల కలిగే అసౌకర్యాలను తగ్గించవచ్చు:కీమోథెరపీ . క్యాన్సర్‌కు కీమోథెరపీ పొందుతున్న రోగులతో పని చేసే నిపుణులు, అల్లం చికిత్స తర్వాత వికారం నుండి ఉపశమనం కలిగిస్తుందని మరియు వికారం నిరోధక మందుల యొక్క కొన్ని దుష్ప్రభావాలు లేకుండా ఉంటుందని అంటున్నారు.గర్భం . తరతరాలుగా, మహిళలు "మార్నింగ్ సిక్నెస్" మరియు గర్భధారణతో సంబంధం ఉన్న ఇతర వికారాల ను తగ్గించే అల్లం శక్తిని ప్రశంసించారు. అమెరికన్ అకాడమీ ఆఫ్ అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ కూడా అల్లంను వికారం మరియు వాంతులకు ఆమోదయోగ్యమైన ఔషధేతర నివారణగా పేర్కొంది.ఉబ్బరం మరియు గ్యాస్ . అల్లం తినడం వల్ల కిణ్వ ప్రక్రియ, మలబద్ధకం మరియు ఉబ్బరం మరియు పేగు వాయువు యొక్క ఇతర కారణాలను తగ్గించవచ్చు.కణాలపై అరుగుదల . అల్లం యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. ఈ అణువులు ఫ్రీ రాడికల్స్‌ను నిర్వహించడానికి సహాయపడతాయి, ఇవి కణాల సంఖ్య చాలా ఎక్కువగా పెరిగినప్పుడు కణాలను దెబ్బతీసే సమ్మేళనాలు.అల్లం వాపు నిరోధకమా? అది సాధ్యమే. అల్లంలో 400 కంటే ఎక్కువ సహజ సమ్మేళనాలు ఉన్నాయి మరి యు వీటిలో కొన్ని వాపు నిరోధకం. అల్లం తినడం వల్ల రుమటాయిడ్ ఆర్థరైటిస్ లేదా శ్వాసకోశ వాపు వంటి పరిస్థితులపై ఏదైనా ప్రభావం చూపుతుందో లేదో తెలుసుకోవడానికి మరిన్ని అధ్యయనాలు మాకు సహాయపడతాయి.

## అల్లం టీ ప్రయోజనాలు

చలి నెలల్లో అల్లం టీ అద్భుతంగా ఉంటుంది మరియు రాత్రి భోజనం తర్వాత రుచికరంగా ఉంటుంది. మీరు కొద్దిగా నిమ్మకాయ లేదా నిమ్మరసం, మరియు కొద్దిగా తేనె జోడించి గొప్ప పానీయం తయారు చేసుకోవచ్చు.వాణిజ్య అల్లం టీ బ్యాగులు అనేక కిరాణా దుకాణాల్లో లభిస్తాయి మరియు ఎండిన అల్లంను కలిగి ఉంటాయి, కొన్నిసార్లు ఇతర పదార్థాలతో కలిపి ఉంటాయి. ఈ టీ బ్యాగులు బాగా నిల్వ ఉంటాయి మరియు కాయడానికి సౌకర్యంగా ఉంటాయి. ఎండిన అల్లంతో పోల్చదగిన బలమైన ఆరోగ్య ప్రయోజనాలను తాజా అల్లం కలిగి ఉంటుంది, కానీ ఎండిన అల్లంతో తయారుచేసిన టీ తేలికపాటి రుచిని కలిగి ఉండవచ్చు.తాజా అల్లంతో అల్లం రూట్ టీ తయారు చేయడానికి కొంచెం ఎక్కువ తయారీ అవసరం కానీ మరింత తీవ్రమైన, ఉల్లాసమైన పానీయం అందిస్తుంది.